శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## బ్రహ్మోత్సవాల అనంతరం అత్తారింటికి చేరుకున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి



**పెంచలకోన(రావూరు), మే25(ప్రభాతవార్త** ప్రము ఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు ఉ భయదేవేరులతో కలసి బ్రహ్మోత్స వాల అ నంతరం తన అత్తగారి ఊరైన గోనుపల్లికి శనివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారిని ఉభయదేవేరు లతో కలసి పల్లకిలో వుంచిపల్లకిని కాలినడ కన బోయిలు మోస్తూ పెంచలకోన నుండి స్వామి వారి అత్తగారి ఊరైన గోనుపల్లికి గో



వింద నామ స్మరణలు చేస్తే తీసుకువేళ్ళా రు.స్వామి వారు ఉభయదేవేరులతో గ్రామా నికి వస్తుండటంతో గోనుపల్లిలో పండుగవాతావరణం నెలకోంది. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి గ్రా మంలోకి స్వాగతం పలుకుతూ మొక్కుబడులు సమ ర్పించుకున్నారు. అనంతరం సాయంత్రం గ్రామంలో స్వామి వారి గ్రామోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు,గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ జె.విజయ సాగర్ బాబు,బ్రహ్మో త్స వాల పర్యవేక్షకుడు దబ్బుగుంటవెంకటేశ్వర్లు, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయ ణ,వెల్లంపల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారినూతలపాటి శ్రీధర్ నాయుడు, ఆలయ ప్రధా నార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి,అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి,వర్ధన్ స్వామి నాగరాజు స్వామి, మోక్షజ్ఞ స్వామి, తదితరులున్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని దర్శించుకున్న సుప్రీంకోర్టు జస్టిస్ శ్రీ సిటి రవికుమార్ దంపతులు



**బుచ్చి మే 26 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయిని సుప్రీం కోర్టు జస్టిస్ సి టి రవికుమార్ దంపతులు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా దేవాదాయ శా ఖాధికారి జంజనం శ్రీనివాస్‌రావు మరియు దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణా ధికారి విరుపార్ఘుల గిరికృష్ణ అతిథులను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. శ్రీలక్ష్మీగణ పతి,శ్రీ మల్లికార్జునస్వామి,శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని,శ్రీ కామాక్షితాయి వద్ద వారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలుజరిపించారు. అతిథులను స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి అ మ్మవారి చిత్రపట్టం లడ్డు పులిహోర ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదపండి తులుఅతిథులకు వేదాశ్వరచనం అందజేశారు. వీరి వెంట జిల్లా న్యాయమూర్తు లు,అధికారులు,సిబ్బంది, తదితరులున్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలకు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** పవిత్రపు ణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్స వాలకు సం బందించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఒ విరుపార్ఘుల గిరికృష్ణ,ఆలయ ప్రధానా ర్చాకులు గంగా వెంకట ప్రసాద్ తెలియ జేశారు.శనివారం ఆలయ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మా ట్లాడుతు ఈనెల 28 నుండి జూన్ 7 వరకు బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా నిర్వ హించినున్నట్లు తెలిపారు. ఇందుకు గాను అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళుతున్నట్లు తెలి పారు. ఎన్నికల కోడ్ ఉన్నందున పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం లేదని కొన్ని కార్యక్రమాలు మాత్రమే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు పారిశుధ్యం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.అనంతరం ఆలయ ప్రధానార్చకులు గంగా వెంకట ప్రసాద్ మాట్లాడుతు ఈనెల 29 వ తేది ధ్వజారోహణం కొడిముద్ద కార్యక్రమం ఉంటుందని చెప్పారు.బ్రహ్మో త్స వాల అనంతరం ఒడియతి ఉత్స వాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి అమ్మవార్ల కృఫకు పాత్రలు కావాలని పిలుపునిచ్చారు.

## ఆలయ భూమిని పరిశీలించిన తహసిల్దారు

**బుచ్చి మే 25 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో ఆలయానికి సంబందించి 90 సెంట్లు భూమిని ఒ వ్యక్తి కబ్జా చేశాడని గ్రామస్తులు ఆరోపించారు.దీంతో ఆలయ ఇఒ విరుపార్ఘుల గిరికృష్ణా నెల్లూరులోని ఆర్‌డిఒకి ఫిర్యాదు చేశారు. శనివారం తహసిల్దారు,రెవిన్యూ అధికారులు స్థలా న్ని పరిశీలించారు. రెవిన్యూ అధికారులు ఆలయ ఇఒ గిరికృష్ణా వద్ద ఆస్థలం విషయం వివరాలు తీసు కోగా అది ఆలయానికి సంబందించిన సత్రాలదని ఇఒ తెలుపగా సత్రాలకు సంబందించిన ఆస్థలాన్ని స్వాధీనం చేస్తానని రెవిన్యూ అధికారులు తెలిపినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి రథోత్సం



**కొడవలూరు మే 25 ప్రభాతవార్త** : కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలు కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ బ్రహ్మోత్స వంలో స్వామి వారు ఉభయ దేవేరులతో ప్రతిరోజు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా శనివారం స్వామివారికి కళ్యాణం అనంతరం రథోత్స వంపై గ్రామ పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకను తిలకించేందుకు నార్త్‌రాజుపాలెం గ్రామం నుండే కాక చుటు ప్రక్కల గ్రామల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి, స్వామి దర్శించి, రథోత్స వంలో పాల్గోని, స్వామి వారికి మొక్కులు తీర్చుకోని, స్వామి వాకి కృపా కటాక్షలకు పాత్రులైనారు. అంతేకాక ఈ రథోత్స వం సమయంలో ఆ ప్రాంతమంతట గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది. ఈ రథోత్స వంలో విచ్చేసిన భక్తజనాలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ధర్మకర్త ఇరువురు యోగానంద రెడ్డి, ఉభయదాత పోశంరెడ్డి దిలీప్ కుమార్‌రెడ్డి ఆధ్యర్యంలో ప్రత్యేక చర్యలను చేపట్టడం జరిగింది. విచ్చేసిన భక్తులకు వీరు అన్నప్రసాదాలు వితరణ, శీతలపానీయాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

## శ్రీ సత్యనారాయణ స్వామికి వైభవంగా ఏకాంత సేవ



**కావలి, మే 25 ప్రభాతవార్త** కావలి రామమూ ర్తిపేటలో వేంచేసి వున్న శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వంలో భాగంగా శ్రీ స్వామి వారికి ఏకాంత సేవ ఎంతో వైభవంగా జరిగింది. వేదపండితులు శ్రీ సత్యనారాయణ స్వామిని రకరకాల పూలతో అలం కరించి ఏకాంత సేవ నిర్వహించారు. భక్తులు ఏకాంత సేవను తిలకించి తరించారు. ఆల య అర్చకులు డి.శ్రీనివాసాచార్యులు, వేదపండితులు విశేష పూజలు నిర్వహించారు. భక్తులుసంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలుస్వీకరించారు.శుక్రవారం రాత్రిఏకాంతసేవతో బ్రహ్మోత్స వాలు ముగిశాయి.

## వెయ్యి మంది సిబ్బందితో ఓట్ల లెక్కింపు

**ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు**
**కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల పటిష్ట బందోబస్తు**
**సిసి కెమెరాలు నిఘాలో కౌంటింగ్**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్**



**నెల్లూరు అర్బన్, మే 25, ప్రభాతవార్త** భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ సార్వ త్రిక ఎఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో సుమారు వెయ్యి మంది సిబ్బందిని కౌంటింగ్ విధులకు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4న తేది ఉదయం 8 గంటలకు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీ రింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభ మవుతుందని, సుమారు వెయ్యి మంది సిబ్బందిని కౌంటింగ్ విధులకు కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొ న్నారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికా రులు, సిబ్బంది అందరూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని సూచించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలె ట్ ఓట్ల లెక్కింపు 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని చెప్పారు. జిల్లా లోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అత్యధికంగా కోవూరు నియోజకవర్గంలో 324 పోలింగ్ బూత్‌లు, అత్యల్పంగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 248 పోలింగ్ బూత్‌లు ఉన్నట్లు కలెక్టరు చెప్పారు. ఇప్పటికే ఆర్‌వోలు, ఏఆర్‌ఓలకు ఓట్ల లెక్కింపు పై శిక్షణ ఇచ్చామని, సిబ్బందికి కూడా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కౌం టింగ్ ప్రక్రియను పరిశీలించడానికి నలుగురు అబ్జర్వర్లను ఎన్నికల సంఘం నియమించిందని, అబ్జర్వర్ల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియను నిర్వ హిస్తామన్నారు. అబ్జర్వర్ సంతకం చేసిన తర్వాత మాత్రమే రౌండ్ల వారీగా ఫలితాలను ప్రకటిస్తామ న్నారు. కౌంటింగ్ కేంద్రంపై డ్రోన్లు ఎగరకుండా రెడ్‌జోన్‌గా ప్రకటించామని, స్టేట్, ఆర్మ్‌డ్, సిఆర్ పిఎఫ్ పోలీసులతో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 130 నుంచి 140 సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇటీవల పోలింగ్ సమయంలో గొడవలు జరిగిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, పోలీసులు కార్టన్ సెర్చ్ కూడా నిర్వహించి గ్రామ స్తులకు అవగాహన కల్పించారన్నారు. వాహనాలు, ఆయుధాలు గుర్తించి పోలీసులు సీజ్ చేసినట్లు చె ప్పారు. ఓట్ల లెక్కింపు అనంతరం గెలిచిన అభ్యర్థు లు విజయోత్స వ ర్యాలీలు నిర్వహించుకోవడానికి అనుమతులు లేవని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ చెప్పారు. ఇందుకు రాజకీ య పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు అర్బన్, మే 25, ప్రభాతవార్త :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారి తనిఖీల్లో భాగంగా శనివారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సెదు మాధవన్, నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్, అదనపు ఎస్‌పి సౌజన్య, స్పెషల్ డిప్యూటీవ్ కలెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఏపీపీఎస్సీ పరీక్ష

**డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్ష**
**జిల్లాలోని 5 కేంద్రాల్లో పరీక్షకు హాజరైన 62.61 శాతం అభ్యర్థులు**



**నెల్లూరు అర్బన్, మే 25, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పరీక్ష ప్రశాంతంగా జరిగింది. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం ఏపీపీఎస్సీ శనివారం ఉదయం ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహించింది. కావలిలో పిబిఆర్ విశ్వదయ ఇంజనీరింగ్ కాలేజీ, రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరంగ్ కాలేజీ, రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో, కోవూరులోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, ముత్తుకూరు రోడ్‌లోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, పొట్టెపాలెం సమీపంలోని అయాన్ డిజిటల్ జోన్ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 1070 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 670 మంది హాజరుకాగా, 400 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 62.61 శాతం మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## అటవీ అధికారుల అధుపులో ఎర్రచందనం కూలీ



**రాపూరు,మే25ప్రభాతవార్త** పెంచలకోన బ్రహ్మో త్స వాల సమయంలో ఎర్రచందనం అక్రమ రవాణా చేసేందుకు ఎర్రచందనం చెట్లనునరికేందుకు వస్తున్న ఒక కూలిని,ఒక కారు,వంట సామాగ్రిని పారెస్ట్ అది కారులు స్వాధినపరచుకున్నారు. ఇందుకుసంబందిం చి రాపూరు రేంజ్ అటవీ అధికారి రవీంద్ర బాబు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.పెంచలకోన బ్ర హ్మోత్స వాల సమయంలో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందన్న అనుమానంతో తమ సి బ్బంది గత వారం రోజులుగాపెంచలకోన ప్రాంతం లో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. తమిళనాడు నుండి ఎర్రచందనం కూలీలు వస్తున్నారన్న సమాచారంలో తిరుపతి టాస్క్ పోర్స్ సిబ్బంది కూడా పెంచలకోనకు వచ్చి తనిఖీలు 10 బృందా లుగా చేపట్టినట్లు తెలిపారు.ఈ క్రమంలో పెంచల కోనకు సమీపంలోని ఎర్రకాలువ వద్ద ఒక ఒక కూ లిని అధుపులోకి తీసుకోగా మరోకనలుగురు పారిపో యినట్లు వారు తెలిపారు. కూలీతో పాటు వంట సామాగ్రి,ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లుతెలి పారు. అధుపులోకి తీసుకున్న కూలీని, కారును టాస్క్ పోర్స్ సిబ్బంది విచారణ నిమిత్తం తిరుపతి టాస్క్ పోర్స్ కార్యలయానికి తరలించనట్లు తెలిపారు. ఈ దాడులలో గోనుపల్లి డిఆర్‌ఓ మస్తా నయ్య, వారి సిబ్బంది, కలువాయి డిఆర్‌ఓ బాలాజీ వారి సిబ్బంది,గోనుపల్లి బెస్ క్యాంపు ప్రొటక్షన్ పోర్స్ వున్నట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు మహిళా ఉపాధి కూలి మృతి







**ఉదయగిరి, మే 25, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలో హృదయ విధారక సంఘ టన శనివారం చోటు చేసుకుంది. ఉదయగిరిలోని యాదవ వీధికి చెందిన పెరుమాళ్ళ వెంకటలక్ష్మి రోజువారి కూలి పనులలో భాగంగా ఉదయగిరి బిజ్జంపల్లి గ్రామాల మధ్యలో ఉన్న కొత్తచెరువు వద్ద ఎన్‌ఆర్‌జెసి ఉపాధి హామీ పనులకు వెళ్లి అక్కడున్న చెరువులో ప్రమాదవశాత్తు నీళ్లలో మునిగి చనిపో యింది. కేసు నమోదు చేసి విచారిస్తున్న సిఐ వి. గిరిబాబు తెలిపిన వివరాల మేరకు రోజు వారి ఉ పాధి హామీ పనులకు వినియోగించే పనిముట్లను కొన్ని రోజుల క్రితం కొత్త చెరువులో పనులు నిర్వహి స్తూ అక్కడే ఉంచడం జరిగింది. అయితే ఈ నెల 13, 14వ తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు కొత్త చెరువులోకి నీరు భారీగా వచ్చి చేరాయి. పనిము ట్లను తీసుకుందామని ప్రయత్నించి రెండు రోజుల క్రితం విఫలమైన వీరు మరల తన ఇద్దరు ఉపాధి పనులు చేసే మహిళా స్నేహితులతో కలిసి శనివారం ఉదయం 8.30 ప్రాంతంలో నీటిలోకి దిగడం జరిగింది. వీరు వెళ్లే కొంది నీటి గుంతలో పడిపోయి మిగిలిన ఇద్దరు అదృష్టవశాత్తు బయటపడగా పెరుమాళ్ళ వెంకటలక్ష్మి మాత్రం లోతైన గుంతలో పడిపోయి నీరు ఎక్కువగా ఉండటం వల్ల తిరిగి రాలేక మునిగిపోవడం జరిగింది. చెరువులో నుండి బయటకు వచ్చిన ఇద్దరు మహిళలు గట్టిగా కేకలు వేస్తూ కొంత దూరంలో ఉపాధి పనులు చేసుకుంటూ ఉన్నవారిని పిలిచే ప్రయత్నం చేయగా వారు పరిగెత్తుకుంటూ వచ్చి నీళ్లలో దిగి ఆమెను బయటకు తీసుకొచ్చి ఉదయగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. కానీ ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలియజేశారని సిఐ గిరిబాబు తెలిపారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి భౌతిక దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ఆయన తెలియజేసారు. ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## ఒకే రోడ్డు రెండు శిలాఫలకాలు

**మనుబోలు, మే 26, ప్రభాతవార్త** మండలంలోని పిడూరుపాలెం రోడ్డు వద్ద రెండు శిలాఫలకాలు దర్శనమిస్తున్నాయి. ఈ రెండు శిలాఫలకాలు ఒకటి ఇప్పటి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిది, రెండోది అప్ప టి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిది. ఈ రెం డు శిలాఫలకాలు ఇక్కడ ఎందుకు దర్శనమి స్తున్నా యో తెలుసుకుందాం. రాష్ట్ర వ్యవసాయ మంత్రి కా కాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి కాక ముందు పిడూరు పాలెం గ్రామ రోడ్డును 09-03-2021న ప్రారంభించారు. ఈ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డీఐయు విభాగం రోడ్డును డీఎంఎఫ్ నిధులు రూ.1.15కోట్లతో నిర్మించారు. సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, అగ్రిపాసెసింగ్ మంత్రిగా ఉన్న సమ యంలో 02-03-2019న పై నిధులతో శంకు స్థాపన చేశారు. అ రెండు శిలాఫలలో ఎమ్మెల్సీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరు ఉండటం విశేషం. అక్కడక్కడా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ కోటాలో మంత్రి పదవి వచ్చినప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మంజూరు చేయించారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో అక్కడక్కడ సోమిరెడ్డి మంజూరు చేసిన పథకాలను సర్వేపల్లి శాసనసభ్యులుగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించిన శిలాఫలకాలు దర్శనిమస్తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా వీళ్ళద్దరి మధ్యనే పథకాలలో, పనులలో రాజకీయంలో పోటీ కొనసాగుతుంది.



## నాగులవరం శివాలయంలో కండ్లగుంట దంపతులు ప్రత్యేక పూజలు



**బిట్రగుంట, మే 25 ప్రభాతవార్త :** బోగోలు మండలం నాగులవరం గ్రామంలోని నాగమల్లేశ్వరస్వామి, అమ్మవార్ల ఆలయాలలో సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు,కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారికి, అమ్మవార్లకు, నవగ్రహాల మందిరంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కాండ్ర రఘురామనాయుడు, కంచర్ల రమణయ్య, గోవర్ధన్‌నాయుడు, మాలేపాటి శ్రీహరినాయుడు, ఉప్పు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగు పరచండి



**నెల్లూరు టౌన్ ,మే25, ప్రభాతవార్త :** జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట పరిధిలోని అన్ని ప్రాజెక్టుల లో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు చక్కగా మెరుగు పరుచుకోవాలని అందుకు సీడీపీఓలు, సూపర్‌వైజర్లు తరమగా కేంద్రాలను పర్యవేక్షిస్తూ కార్యకర్తలకు తగిన సూచనలు సలహాలు అందజేయాలని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ పిలుపునిచ్చారు. నగరంలోని గాంధీ నగర్‌లో ఉన్న మహిళ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీడీపీఓలు, సూపర్‌వైజర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని అనంతసాగరం, ఆత్మకూరు, వింజమూరు, కావలి, వెంకటాచలం, ఉదయగిరి ప్రాజెక్టుల నుండి సీడీపీఓలు, సూపర్‌వైజర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి బి.హేన సుజన్ హాజరై మాట్లాడుతూ గత నెల అంగన్‌ఆడీ కేంద్రాల యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. సీడీపీఓలకు సూపర్‌వైజర్లు కనీసం ఐదు అంగన్‌వాడీ సెంటర్లు సందర్శించాలని ఆదేశించారు. మే మాసంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రంలో ఆట పాటల ద్వారా విద్యను అందించి మధ్యాహ్నం పిల్లలకు భోజనం అందజేయాలని సూచించారు. 15 రోజులు అంగన్‌వాడీ కార్యకర్త, 16 రోజులు అంగన్‌వాడీ ఆయా విధులను నిర్వహించాలని సూచించాలని. ఈ విధుల నిర్వహణలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన, అంగన్‌వాడీ సెంటర్లను తెరవకుండా మూసివేసిన వారిపైన శాఖాపరమైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. సంపూర్ణ పోషణ్ యాప్‌లో పోషణ ట్రాక్టర్, సీఆర్ యాప్ ప్రతి రోజు అప్డేట్ చేస్తూ అంగన్‌వాడీ సెంటర్‌లో ఉన్న దస్త్రాలను అప్డేట్ చేయాలని అన్నారు. టీహెచ్‌ఆర్ అందరికి అందే లాగా చూడాలని సూచించారు. ఆర్థికపరమైన ఆరోపణలు వస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమిష్టి కృషితో పిల్లల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రంధాలయం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత



**ఉలవపాడు, మే25, ప్రభాతవార్త :** వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులతో ముందుగా నీతి కథలు, విజ్ఞానాన్ని అందించే మంచి మంచి పుస్తకాలు చదివించి అనంతరం క్యారమ్స్, చెస్, మ్యూజికల్ చైర్స్ మొదలగు ఆటలు ఆడిపించడం జరిగింది. ఈ 10 రోజుల పాటు జరిగిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన విజేతలకు సుమారు 150 బహుమతులు దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కోటిరెడ్డి సుచరితారెడ్డి బహుమతి దాతగా నిలిచి విద్యార్థుల ప్రేమకు పాత్రులయ్యారు. ఆమెకి గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం నాడు జరిగిన శిక్షణా తరగతులకు మొత్తం 42 మంది విద్యార్థులు హాజరయ్యారని గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు తెలిపారు.

## పిల్లల సంరక్షణ మనందరి బాధ్యత



**కావలి రూరల్, మే 25 ప్రభాతవార్త :** పిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని వారిని సంరక్షించుకొని విద్యాబుద్ధులు నేర్పించాలని కావలి న్యాయస్థానాల లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గిరిజన కాలనీలో అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ చిన్నారులను అక్రమ రవాణా చేసి వారిని యాచకులుగా తయారు చేసినా కఠినమైన చర్యలు వుంటాయన్నారు. ఆ చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. సీనియర్ న్యాయవాది, లీగల్ ఎయిడెడ్ మెంబర్ సాయిప్రసాద్ మాట్లాడుతూ బాల కార్మికుల నిషేధ చట్టంపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని బాలబాలికలను పాఠశాలలకు పంపి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. పిల్లలను క్రమశిక్షణతో మంచి అలవాట్లతో సమాజంలో పెంచాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో యానాది సంఘాల కూటమి ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య, పంచాయతీ సెక్రటరీ పి.నరేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ యం.అనూష, వెటర్నరీ అసిస్టెంట్ శ్రావణ్‌కుమార్, విఆర్వో బాలకోటయ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీహరిబాబు, గిరిజన కాలనీ వాసులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## యాచకుడికి అంత్యక్రియలు నిర్వహించిన అభయం స్వచ్ఛంద సేవా సంస్థ



**కావలి, మే 25 ప్రభాతవార్త :** గుర్తు తెలియని యాచకుడు మృతి చెందాడని కావలి వన్‌టౌన్ పోలీసులు కావలి అభయం స్వచ్ఛంద సేవా సంస్థకు శనివారం సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన అభయం సేవకులు ఇవిఎస్, మహర్షి, కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శివకుమార్, బాలకృష్ణలు బాలకృష్ణారెడ్డినగర్ స్మశానంలో దగ్గరుండి యాచకుడికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అభయం సేవా సంస్థ బాధ్యుల్ని అభినందించారు.

## 27న మండల మీట్

**బిట్రగుంట, మే 25 ప్రభాతవార్త :** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 27న మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిపి మేకల సుజాత తెలిపారు. ఈ సమావేశంలో తాగునీటి సమస్యపై చర్చించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిటిసి సభ్యులు పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

## రంగిడి నాగేశ్వరరావు వర్దంతికి చికెన్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, మే 25 ప్రభాతవార్త :** కావలి పట్టణం వెంగళరావునగర్‌కు చెందిన విశ్రాంత ఎస్ఐ స్వర్గీయ రంగిడి నాగేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు రంగిడి నాగరాజు, రేఖ,మనుమరాలు సాయిశ్రేయ సహకారంతో శనివారం స్థానిక వెంగళరావునగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలోని 50 మంది పేద పిల్లలకు చికెన్ బిర్యానీ ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గంధం ప్రసన్నాంజనేయులు, పల్లపు చిట్టిబాబులు పాల్గొని చికెన్ బిర్యానీ ప్యాకెట్లు అందజేసి మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద పిల్లలకు భోజన ప్యాకెట్లు వితరణ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. నాగేశ్వరరావు ఎస్ఐగా ఉద్యోగంలో వున్నప్పుడు అందరితో కలిసిమెలిసి వుండే వారని తెలిపారు. ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారన్నారు. ఆయన మన మధ్యలేకపోవడం బాధాకరమని తెలిపారు. దాతలను అభినందిస్తున్నామన్నారు. నాగేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి వుండి తమకు తోచిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు రంగిడి నాగరాజు, రేఖ, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో మాసిక మహోత్సవ ర్యాలీ



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్ ప్రాంతంలో ఉన్న అట్ల కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మాసిక మహోత్సవ ర్యాలీలో భాగంగా శనివారం గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రధానంగా యుక్త వయస్సు ఉన్న యువతులు రుతు క్రమ సమయంలో మనం తినే ఆహారాన్ని బట్టి రుతుస్రావం ఆధారపడి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని మంచి ఆహారం తీసుకోవడమే కాకుండా క్రమం తప్పకుండా మంచినీరు తాగేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు తీసుకోవాల్సిన పౌష్టికాహారం తదితర విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం సెక్టార్ పరిధిలో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యం వద్దు



**కోవూరు, మే 25 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూప వద్దని కోవూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. కోవూరు ప్రాజెక్టు పరిధి లోని నేతాజీ నగర్, పడుగుపాడు ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు, బాలింతలకు బలవర్థకమైన పౌష్టికాహారం అందజేస్తున్నామని, దీనిని క్రమం తప్పకుండా భుజించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు క్రమం తప్పకుండా గృహ సందర్శన చేసి వారిలో అవగాహన పెంచాల న్నారు. దీంతో పాటు కేంద్రాల నిర్ణీత వేళలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## కొండెక్కిన కూరగాయాలు : సామాన్యుడు కొనడం కష్టమే



**ఉలవపాడు, మే25, ప్రభాతవార్త :** కూరగాయాల ధరలు మండిపోతున్నాయి. సాధారణంగా వేసవిలో టమోటా ధరలు మాత్రమే పెరగడం చూస్తుంటాం. కానీ ప్రస్తుతం అన్ని రకాల కూరగాయాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పంట ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. అదే విధంగా అన్ని రకాల ధరలు పెరిగిపోయాయి. నలుగురు ఉన్న కుటుంబంలో ఒక్క రోజు కూరగాయలకు కనీసం రూ.150పైనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్‌లో ధరలు భగ్గుమంటుండటంతో చిరు వ్యాపారులు వ్యాపారం చేయడమే మానివేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఉలవపాడులోని ఏ రోజుకారోజు కూరలు కొనుగోలు చేయడం ఎక్కువ. బీన్స్ రూ.150లు, పెద్దచిక్కుళ్ళు రూ.100లు, పచ్చిమిర్చి రూ.100లు, క్యారెట్ రూ.80లు, దొండ రూ.60లు, బంగాళదుంప రూ.50లు, క్యాబేజి రూ.50లు, గోరుచిక్కుళ్లు రూ.60లు, బెండ రూ.60లు, టమోటా రూ.50లు, చామదుంప రూ.60లుగా ధరలు ఉన్నాయి. తోడపుబండ్లతో, ఆటోలలో కాలనీల్లో తిరుగుతూ కూరగాయాలు విక్రయిస్తుంటారు. కానీ వాటి ధరలు అధికంగా ఉండటంతో తోపుడు బండ్ల వారు రావడమే మానేశారు. టామోటారు రూ.45నుండి రూ.50లు పలుకుతుండగా రిటైల్‌గా కిలో రూ.50లు నుంచి రూ.60లు వరకు విక్రయిస్తున్నాయి. ఈ ధరల దెబ్బకు నిరంతరం తోపుడు బండ్లపై విక్రయించే వ్యాపారులు గత మూడు రోజుల నుంచి తమ వ్యాపారాలను మానేశారు.

## చిన్న, సన్న రైతుల జీవనోపాధికై ఆగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టు

**పొదలకూరు, మే 25, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో త్వరలో జికెఎఫ్ అగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్, కోషెర్ క్రిమేట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి, భారతదేశంలోని కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టును అమలు చేయాలని సంస్థ నిర్ణయించిందని కనకమహాలక్ష్మీ సేవా సంస్థ నిర్వాహకులు తెలిపారు. మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో కిమ్స్ సంస్థ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఛానల్ మెంబర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చిన్న, సన్న కారు రైతుల జీవనోపాధిని పెంపొందించడానికి అగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టు వివిధ రకాల చెట్లను నాటడం వలన కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వాతావరణ సవాళ్లకు వ్యతిరేకంగా స్థితిస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా కార్బన్ శోషణకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. అదే సమయంలో, ఈ ప్రాజెక్టు స్థిరమైన జీవనోపాధిని అందించడం ద్వారా స్థానిక రైతులకు, ప్రజానీకానికి, మహిళలకు మెరుగైన జీవనోపాధి లభిస్తుందన్నారు. వ్యవసాయం, అటవీ, పర్యావరణ పరిరక్షణ మధ్య సహజీవన సంబంధాన్ని పెంపొందించడం ద్వారా వివిధ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు దోహదం చేస్తుందన్నారు. నాటిన చెట్లు, మట్టిలో కార్బన్ సీక్వెస్ట్రేషన్ ద్వారా గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాల తొలగింపుకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రాజెక్టు చెట్టు బయోమాస్, మట్టిలో కూరుకుపోయిన కార్బన్‌ను లెక్కించడం, కార్బన్ క్రెడిట్ మెకానిజం కింద ఈ ప్రాజెక్టు నమోదు, ధృవీకరణను చేపట్టడం దీనికి సంబంధించి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు జూన్ 26వ తేదిన చెన్నారెడ్డిపల్లి గ్రామంలో టెంపుల్ సెంటర్ సమీపంలో రైతు భరోసా కేంద్రం దగ్గర ఇందుకు సంబంధించిన ప్రాజెక్టు సమావేశం జరుగుతుందని వీటికి సంబంధించి వ్యక్తులు లేదా సంఘాలు అందరూ సమావేశానికి హాజరు కావాలని ప్రాజెక్టు కార్యచరణ పై ఆసక్తి కరమైన విషయాలు సమావేశంలో వివరిస్తారని తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాలలో జల్లెడ పడుతున్న పోలీస్ యంత్రాంగం

**బిట్రగుంట, మే 25 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపధ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ యంత్రాంగం తమ సోదాల్ని ముమ్మరం చేసింది. గ్రామాలలో అనుమానస్పద వ్యక్తుల ఇళ్లల్లో మారణాయుధాలు వంటివి ఏదైనా వున్నాయనే ఉద్దేశంతో జల్లెడ పడుతున్నారు. గత వారం రోజుల నుండి కప్పరాళ్ళతిప్ప, అల్లిమడుగు సంఘంతో పాటు కొన్ని చోట్ల ఈ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. తనిఖీలలో భాగంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేనటువంటి వాహనాల్ని స్వాధీనపర్చుకుంటున్నారు. కౌంటింగ్ అనంతరం అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యల్ని చేపడుతున్నారు.

# ఘనంగా మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవం





భక్తులతో కిటకిటలాడిన మాలకొండ
గోవిందనామస్మరణతో
మార్మోగిన ఆలయం
50వేలమందికి పైగా భక్తుల దర్శనం
సర్వదర్శనానికి 3గం॥లకి పైగా సమయం
అనుకూలించిన వాతావరణం







**వలేటివారిపాలెం మే 25, ప్రభాతవార్త** మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారి జయంతోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది మే మాసంలో స్వామివారి జయంతి ఉత్సవాన్ని ఆలయఅధికారులు నిర్వహించడం ఆనవాయతీ.జయంతి రోజున స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే కోరికలు ఫలిస్తాయన్న నమ్మకం భక్తుల్లో బలంగా ఉంది. దీంతో తెలుగురాష్ట్రాలకి చెందిన సుమారు 50వేలకి పైగా భక్తులు మాలకొండకు వచ్చారు.ఉదయం 5.30 నుంచి సాయంకాలం 5.30వరకు 50వేలకి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.క్యూలైన్ లడ్డుకౌంటర్ దాకా నిలిచిపోయింది. పోలీసు లు,ఆలయ సిబ్బంది క్యూలైన్ క్రమబద్ధీకరించారు. భక్తులు మొక్కుబడులు చెల్లించారు.పొంగళ్లు పొంగించి స్వామివారికి నైవేద్యం పెట్టారు. తలనీలాలు తీయించుకొన్నారు.దీంతో మాలకొండ ఆలయం గోవిందనామ:స్మరణతో మార్మోగింది.స్వామివారి సర్వదర్శనానికి సుమారు 3గం॥ల సమయం పట్టింది.శనివారం మాలకొండలో వాతావరణం చల్లగా ఉండడంతో భక్తులు ఆనందానికి అవదుల్లేవు. జనరద్దీ దృష్ట్యా ప్రత్యేక పూజలు మాత్రం రద్దుపరిచారు.దేవాదాయశాఖ తిరుపతి రీజనల్ జాయింట్ కమీషనర్ ఎన్‌విఎస్‌ఎన్ మూర్తి భక్తుల ఏర్పాట్లును పరిశీలించారు.వివరాలను ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. స్వామివారిని దరి్శంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్‌తోపాటు ఆలయ సిబ్బంది వెంకటేశ్వరరావు,నారాయణ,ఆలయ ప్రధార పూజారి గౌరీ తదితరులు ఉన్నారు.గుడ్లూరు సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో 5గురు ఎస్సైలు 100మంది పోలీస్‌లు శాంతి భద్రతలు పర్యవేక్షించినట్లు వలేటివారిపాలెం ఎస్సై మహేంద్రనాయక్ తెలిపారు.

**దర్శన ఏర్పాట్లు బేష్:** మాలకొండలో జనరద్దీని దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా అధికారులు ముందుస్తు ఏర్పాట్లు చేశారు.ఆలయ ప్రాంగణమంతా షామియానాలతో చలువ పందిళ్లు ఏర్పాటుచేశారు.క్యూలైన్ మెరుగు పరిచారు.శాంతి భద్రతల పర్యవేక్షణ నిమిత్తం సుమారు 100మంది పోలీసులను నియమించారు.మరుగుదొడ్లు, మంచినీరు,నిలువ నీడ, వైద్యం, విద్యుత్,ఉచిత అన్నదానం, రవాణా తదితర సౌకర్యాలు మెరుగుపర్చారు. వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డా॥ శ్రీనివాసరావు, ఒంగోలు శ్రీరామా సూపర్ స్పెషాలిటివైద్యశాల డా॥ చేవల వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసదుపాయం కల్పించారు.కొండ కింద నుంచి కొండపైకి రవాణా నిమిత్తం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో గతంలో ఏర్పాటుచేసిన ఉచిత బస్సు సౌకర్యం భక్తులకు బాగా ఉపయోగపడింది.లక్ష్మీఅమ్మవారిఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయప్రాంగణంలో ఏర్పాటుచేసిన మహిళల కోలాటం భక్తులను అలరించింది. అమ్మవారి ఆలయానికి వెళ్లేదారి ప్రత్యేకత దృష్ట్యా భక్తుల కొంత అసౌకర్యానికి గురయ్యారు.కొంతదూరం రానుపోను ఒకే దారి కావడంతో భక్తులు అసహనానికి గురయ్యారు.రద్దీ దృష్ట్యా పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకోలేక వెనుతిరిగారు.

**ఊరట కలిగించిన ఉచిత అన్నదానం:** మాలకొండ అటవీ ప్రదేశం.శనివారం మినహా కొండపైన జనసంచారం ఉండదు.దీంతో ఎటువంటి హోటళ్లు ఉండవు. దీంతో ఆలయ అధికారులే ఇక్కడ భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటుచేశారు. ప్రతిశనివారం సుమారు 7వేల మందికి మంచి టేబుల్ భోజనం అందిస్తుంటారు. అయితే ఈ శనివారం వేల సంఖ్యలో భక్తులు ఉండడంతో బఫే సిస్టమ్ ఏర్పాటుచేశారు.సేవకులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులుకు సహకరించినట్లు డీసీ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకులు పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు,యాళ్ల శివకుమార్‌రెడ్డి హరిబ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి వేణుగోపాలరెడ్డి, కోవూరుమాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జయంతి సందర్భంగా వేల మందికి సైతం భక్తులు మాత్రమే

**దాతల సేవకార్యక్రమాలు:** మాలకొండ జయంతి సందర్భంగా భక్తులు మాలకొండకు అధిక సంఖ్యలో వస్తారని గ్రహించిన దాతలు తమ సేవా కార్యక్రమాలును విస్తృతపరిచారు. శ్రీ కృష్ణదేవరాయ సేవాసమితి ఒంగోలు అధ్యక్షులు మద్దల నరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 20వేలమందికి మంచి నీరు,మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు.వైద్యకేంద్రానికి మందులు అందచేశారు.లింగసముద్రం మండలంకు చెందిన చంద్ర మల్లికార్జునరావు బ్రదర్స్ ముళ్లపాటి మాల్యాద్రి లక్ష్మీనరసింహాలు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ తమ తండ్రి మాలకొండ ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు స్వర్గీయ చంద్ర కొండయ్య జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాత్రశ్రీసేవాసమితి సైతం మంచినీరు మజ్జిగప్యాకెట్లు అందచేశారు.

**అడ్డదిడ్డంగా వాహనాలు:** భక్తులు వేల సంఖ్యలో మోటారుబైక్‌లు, ఆటోలు, కార్లు,జీపులు తదితర వాహనాలలో కొండకు చేరారు.ఈ వాహనాలను పార్కింగ్ చేయడానికి అనువైన స్థలం లేదు. దీంతో సుమారు రోడ్డుకి ఇరువైపులా సుమారు 2కి.మీ దూరంలో నిలుపుదల చేశారు.నియంత్రణ లేదు.పర్యవేక్షణ లేదు.ఒక పద్ధతి పాడూలేకుండా ఎవరుపడితే వారు ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేశారు.పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడ్డారు.

## విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీయడమే గీతాంజలి ధ్యేయం



**కోవూరు, మే 25 ప్రభాతవార్త** :పాలిటెక్నిక్ ద్వారా ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తూ భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీపీకార్ప్ టి. చైతన్య తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు అనుబంధంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాల సమావేశం మందిరంలో శనివారం జాబ్ అచీవర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తాము ఎంచుకునే గ్రూపుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ధ్యాస ప్రతి ఒక్కరిలో కలిగి ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అవసరమైన అన్ని రకాల శిక్షణా కార్యక్రమాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పాలిటెక్నిక్ విద్యను అందించడంలో గీతాంజలి కళాశాల ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, హెచ్‌వోడీలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## మాల్యాద్రి నర్సింగ్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీబీసీడబ్ల్యూఓ



**నెల్లూరు, మే 25, ప్రభాతవార్త-విద్య** : నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు వాటర్ ట్యాంకు వద్ద ఉన్న మాల్యాద్రి నర్సింగ్ స్కూల్ శనివారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై.వెంకటయ్య సందర్శించి తనిఖీ చేశారు. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల ధృవీకరణ పత్రాలను వెంకటయ్య క్షుణ్ణంగా పరిశీలించారు. 2024-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆదాయం, కులం, స్థానికత, బదిలీ సర్టిఫికేట్, విద్యార్హత తదితర ధృవీకరణ పత్రాలను విద్యార్థులు స్కాలరిషిప్‌లు పొందేందుకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి ఉన్నారు. అయితే ఈ ధృవీకరణ పత్రాల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నాయా అనే అంశంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐదు శాతం ఫిజికల్ వెరిఫికేషన్‌లో భాగంగా జిల్లా అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని, తనతో పాటు సహాయ సంక్షేమ అదికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు కూడా తనిఖీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ఫీజుల కంటే అధిక ఫీజులు వసూళ్ల చేస్తే యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 25 ప్రభాతవార్త** : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల కిషోర్‌రెడ్డి , కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి - ఎస్ఇ



**వింజమూరు,మే25,ప్రభాతవార్త** : వింజమూరు సబ్‌డివిజన్ పరిధిలోని మండలాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా సత్వరమే పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ మర్ధనాలి పేర్కొన్నారు. శనివారం వింజమూరు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో జలదంకి , కలిగిరి , కొండాపురం, వింజమూరు మండలాల ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సబ్‌డివిజన్ పరిధిలో జలజీవన్ పనుల వివరాలను తెలుసుకున్నారు. సబ్‌డివిజన్ పరిధిలో తాగునీటి సమస్యపరిష్కారానికి కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ పరిష్కారం చూపుతుందనా న్నరు. గ్రామంలో ఎలాంటి తాగునీటి సమస్య ఉన్నా 9100121702నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. వెంటనే సమస్యను పరిష్కరిస్తారన్నారు. గ్రామాల్లోని ఆర్ఒ ప్లాంట్ లు మరమ్మత్తులకు గురయితే అధికారులు గుర్తించి మర్మత్తులు వెంటనే చేయించాలన్నారు. ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ భావనారాయణ, వింజమూరు ఎఇ వరప్రసాద్, కలిగిరి ఎఇ మసూద్ అహ్మద్, కొండాపురం ఎఇ జిలానీబాషా, జలదంకి ఎఇ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## చోరీకి గురైన మోటార్‌బైక్ స్వాధీనం

**కావలి, మే 25 ప్రభాతవార్త** : కావలి వాయునందన ప్రెస్ వీధికి చెందిన మురినెల్లి బ్రహ్మయ్య తనకు సంబంధించిన హీరో డీలక్స్ మోటార్‌సైకిల్‌ని ఇంటి ముందు పెట్టి శుక్రవారం రాత్రి నిద్రపోయాడు. ఉదయం లేచి చూడగా ఎవరో గుర్తు తెలియని దొంగలు బైక్‌ను దొంగిలించారని కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. వన్‌టౌన్ ఎస్ఐ అంబేద్కర్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా మోటార్‌సైకిల్ దొంగిలించిన పాత నేరస్తుడు మర్రిబోయిన వెంకట కౌశిక్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి దొంగిలించపడిన మోటార్‌బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పాతూరులో టివి టవర్ వద్ద గుర్తు తెలియని యాచకుడు మృతి



**కావలి, మే 25 ప్రభాతవార్త** : కావలి పట్టణం పాతూరులోని టివి టవర్ వద్ద గుర్తు తెలియని యాచకుడు మృతి చెంది వుండటాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయాన్ని కావలి వన్‌టౌన్ పోలీసులకు తెలియజేశారు. కావలి వన్‌టౌన్ ఎస్ఐ అంబేద్కర్ సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. గుర్తు తెలియని యాచకుడు గత రెండు రోజులుగా ఇక్కడే వుంటూ స్థానికులు పెట్టిన అన్నం తింటూ తిరుగుతుండేవాడని ఎస్ఐకి తెలిపారు. ఈ వ్యక్తి గురించి ఎలాంటి సమాచారం వున్నా పోలీసులకు తెలియ జేయాలని ఎస్ఐ కోరారు.

## రెండు బైక్‌లు ఢీ - వ్యక్తికి తీవ్రగాయాలు



**వింజమూరు,మే25,ప్రభాతవార్త** : వింజమూరు నుండి కావలివైపు వెళుతున్న బైక్ కలిగిరి మండలం నాగిరెడ్డి పాళెం నుండి వింజమూరు వస్తున్న బైక్‌లు ఎదెరెదురుగా ఢీకొనడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం బొమ్మరాజు చెరువు సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామ సమీపంలో కలిగిరి మండలం నాగిరెడ్డి పాళెంకు చెందిన హరిబాబు తన తల్లి సుశీలతో కలసి బైక్‌పై వింజమూరుకు వస్తున్న సమయంలో వింజమూరు నుండి ఇద్దరు యువకులు కావలి వైపు బైక్‌పై వెళుతుండగా చర్చి వద్దకు రాగానే ఇరువురు ఎదురుగా వచ్చి బైక్‌లు ఢీకొన్నాయి. ఈసంఘటనలో హరిబాబుకు తలకు బలమైన రక్తగాయం కాగా తన తల్లికి స్వల్ప గాయాలైనాయి. వారిని అటుగా వెళుతున్నవారి గమనించి గాయపడిన హరిబాబు, సుశీలను వింజమూరులోని ప్రవేటు వైద్యశాలకు తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని నెల్లూరుకు తరలించారు.

## 5వ తరగతికి బోగోలులో మే29న, జూనియర్ ఇంటర్‌కి కండలేరులో మే31న కౌన్సిలింగ్



**నెల్లూరు టౌన్, మే25, ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ సాంగిక సంక్షేమ గురుకుల విద్యాలయాల వారి ఆధ్వర్యంలో నడపబడుతున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో 2024-2025 విద్యాసంవత్సరానికి గాను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పరిధిలోని బాలికల గురుకులాల్లో 5వ తరగతికి బోగులు గురుకులం నందు, మే నెల 29న మరియు జూనియర్ ఇంటర్‌కి కండలేరు గురుకులం నందు మే నెల 31న మిగులు సీట్ల భర్తీ కొరకు రెండో విడత కౌన్సిలింగ్ వీఆర్‌ఏజీ సెట్ 2024 ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా గురుకులాల సమన్వయకర్త టి.హేమలత తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో మిగులు సీట్ల భర్తీకి బీఆర్‌ఏజీ సెట్ -2024 ప్రవేశ పరీక్షలో మార్కుల ఆధారంగా బాలికల కళాశాల్లో ఉన్న ఖాళీలను 13 నిష్పత్తి ప్రకారం ఎస్సీ కేటగిరిలో 18 ఖాళీలకు గాను కండలేరు గురుకులం నందు ఎంఈసీ గ్రూపులో 7, సీఈసీ గ్రూపులో 11 ఖాళీలు మాత్రమే కలవు. ఎంపీసీ, బైపీసీలలో ఖాళీలు లేవు.(19.25 నుంచి 17.5మార్కుల వరకు అనగా జెండర్ రాయంకు 10.651 నుంచి 12.490వరకు) ఎస్టీ కేటగిరిలో ఎంపీసీ గ్రూపు నందు పేదపావనిలో 1ఖాళీ మాత్రమే కలదు. బైపీసీ గ్రూపు నందు 6 ఖాళీలకు గాను పదపావనిలో 2, ముత్తుకూరులో 1, బుచ్చిరెడ్డిపాలెంలో 2, కోడూరులో 1 మాత్రమే ఉన్నాయి. కండలేరు నందు ఎంఈసీ గ్రూపులో సీఈసీ గ్రూపులో ఖాళీలు ఉన్నాయి. మొత్తం 9 ఖాళీలకు గాను(2.5 నుంచి 2.25 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 1472 నుంచి 1514 వరకు) బీసీ కేటగిరిలో బైపీసీ గ్రూపు నందు 4 ఖాళీలకు గాను పెద్దపావనిలో 2, సూళ్ళూరుపేటలో 1, పుదూరులో 1 మాత్రమే ఉన్నాయి. కండలేరు నందు ఎంఈసీ గ్రూపులో 2, సీఈసీ గ్రూపులో 2 ఖాళీలు ఉన్నాయి. మొత్తం 8 ఖాళీలకు గాను(38 నుంచి 35.25 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 2199 నుంచి 2880 వరకు) ఓసీ కేటగిరిలో ఖాళీలు లేవు. ఏ కేటగిరిలో అయినను కౌన్సిలింగ్ జరుగు తేదీ నాటికి ఖాళీ సంఖ్య మారవచ్చు లేదా స్థిరంగా ఉండవచ్చు. 5వ తరగతిలో మిగులు సీట్ల భర్తీకి బీఆర్‌ఏజీసెట్-2024 ప్రవేశ పరీక్షలో మార్కుల ఆధారంగా బాలికల కళాశాలల్లో ఉన్న ఖాళీలను 1:3 నిష్పత్తి ప్రకారం ఎస్సీ కేటగిరిలో 72 ఖాళీలకు గాను(పెద్దపావని -3, కండలేరు-1, బుచ్చిరెడ్డిపాలెం-3, కోడూరు-5, సంగం-10, ఆదురుపల్లి-6, బోగులు-30, సూళ్లూరుపేట-6, దక్కిలి-21, 14నుంచి 11మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 16,358 నుంచి 20,755 వరు, బీసీ కేటగిరిలో 19 ఖాళీలకు గాను(కండలేరు-2, బుచ్చిరెడ్డిపాలెం-1, కోడూరు-1, సంగం-3, ఆదురుపల్లి-బోగులు-4, పుదూరు-2, సూళ్లూరుపేట-3, దక్కిలి-11,28 నుంచి 25 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 4716 నుంచి 6309 వరు, ఓసీ కేటగిరిలో 6 ఖాళీలకు గాను (పెద్దపావని-1, కండలేరు-1, కోడూరు-1, ఆదురుపలిన-1, సూళ్లూరుపేట-2) 26 నుంచి 21 మార్కుల వరకు అనగా జెండర్ ర్యాంకు 5937 నుంచి 9586 వరకు ఏ కేటగిరిలో అయినను కౌన్సిలింగ్ జరుగు తేదీ నాటికి ఖాళీల సంఖ్య మారవచ్చు లేదా స్థిరంగా ఉండవచ్చు. 5వ తరగతిలో ప్రవేశం కోరు విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి బీఆర్‌ఏజీసెట్ ర్యాంకు కార్డు, 4వ తరగతి చదివిన స్టడీ సర్టిఫికేట్, ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు తీసుకొని ఈనెల 29వ తేదీన ఉదయం 10గంటల నుంచి జరుగు అడ్మిషన్ కౌన్సిలింగ్‌నకు ఒక గంట ముందు అనగా ఉదయం 9గంటల లోపు డాక్టర్ బీఆర్ అబేద్కర్ గురుకుల,ం బోగోలు, నెల్లూరు జిల్లా నందు హాజరు కావలెను. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి ఆర్‌ఏజీ సెట్ ర్యాంకు కార్డ్, 10వ తరగతి మార్క్స్ లిస్టు, ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు తీసుకొని ఈనెల 31వ తేదీన ఉదయం 10గంటల నుంచి జరుగు అడ్మిషన్ కౌన్సిలింగ్‌నకు ఒక గంట ముందుగా అనగా ఉదయం 9గంటలలోపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం, కండలేరు, రాపూరు మండలం, నెల్లూరు జిల్లా నందు హాజరు కావలెను. కౌన్సిలంగ్‌కు హాజరయ్యే విద్యార్థులందరికి సీట్ గ్యారంటీ లేదనే విషయాన్ని గమనించాలని ఆమె స్పష్టం చేశారు. ఏదైనా సందేహాలకు దగ్గర్లోని అంబేద్కర్ గురుకులాల్లో లేదా డీసీఓ కార్యాలయం, నెల్లూరులో లేదా 9030490584, 9494090137, 9885732146 మొబైల్ నెంబర్లకు ఉదయం 9గంటల నుండి రాత్రి 7గంటల వరకు సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా పోలేరమ్మ తల్లి ఉత్సవాలు

**విడవలూరు,మే 25,ప్రభాతవార్త** : మండల కేంద్రం వడ్డీ పాలెం గ్రామంలో వెలసియున్న పోలేరమ్మ తల్లికి గత వారం నుండి వివిధ రకాల తో అభిషేకాలు అర్చనలు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులుపాశం కృష్ణమాట్లాడుతూ అమ్మ వారి దేవాలయం ఏర్పడిరెండు సంవ్సరాలు అయినా సందర్భంగా అమ్మవారికి రెండవ వారోత్సవ వేడుకలు ఘనంగా జరిపినట్లు ఆయన తెలియజేశారు.శనివారం అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు ,అర్చనలు, పొలాభిషేకం నిర్వహించారు.దీంతోమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రం ఆలయ సేవకులు ఏర్పాటు చేశారు.



## గజవాహనంలో కోదండరాముడు



**కోవూరు, మే 25 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాబయద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. శనివారం బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు గజవాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారు గజవాహనంలో కోవూరు పురవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గాదిరాజు సుబ్బరామయ్య, శేషమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## కాలువలు పూడికతీతకు మంచి సమయం

**ఇరిగేషన్,డ్రైనేజిశాఖ అధికారులు స్పందించండి సార్!**



**బుచ్చి మే 25 ప్రభాతవార్త** : ప్రస్తుతం కొన్ని చోట్ల మాత్రమే మోటార్ల కింద రెండో కారు వేస్తున్నారు. కాలువలన్ని ఎండిపోయివున్నాయి. డ్రైన్‌లన్ని పూడి పోయి ఉన్నాయి. ఇరిగేషన్,డ్రైనేజి శాఖ అధికారులు స్పందించి కాలువలు,డ్రైనేజిలు పూడికలు తీయిస్తే రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో అనే కాలువలు డ్రైన్‌లు గుర్రపుడెక్క,తుంగతోపూడి పోయి ఉన్నాయి. అధికారులు స్పందించి కాలువలన్ని పూడిక తీయించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## కొండెక్కిన కోడిగుడ్ల ధరలు

- ఒక్కోదాని ధర హోల్‌సేల్ రూ.6, రిటైల్ రూ.8
- అల్లాడిపోతున్న సామాన్యులు



**ఉలవపాడు, మే 25, ప్రభాతవార్త** : మార్కెట్లో మటన్, చికెన్ ధరలు ఆకాశన్నంటాయి. సామాన్యులకు అందుబాటులో ఉండే కోడిగుడ్డు సైతం ప్రియంగా మారింది. నిన్న మొన్నటి వరకు ఒక్కో గుడ్డు ధర రూ.5పలకగా, నేడు రూ.8కి ఎగబాకింది. ఎండాకాలం కావడంతో కోళ్ల ఉత్పత్తి ఆశాజనకంగా లేకపోవడం, వలన సరఫరా తగ్గి డిమాండ్ పెరిగింది. తీవ్రంగా కాస్తున్న ఎండల వల్ల కోళ్ళు చనిపోతున్నాయని, దాంతో చికెన్ ధర పెరిగిందని, అదే విధంగా కోడిగుడ్ల ధర కూడా పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం 30 కోడిగుడ్ల రూ.180 ధర పలుకుతోంది. హోల్‌సేల్ ఒక కోడిగుడ్డు రూ.6లు కాగా, రిటైల్ ధర రూ.8వరకు ఉంది. కోడిగుడ్డు ధరలు కూడా అందుబాటులో లేకపోవడంతో సామాన్యులు అల్లాడిపోతున్నారు.

## గడ్డివామి దగ్ధం

**అల్లూరు, మే 25 ప్రభాతవార్త** : ఆరుగాలం కష్టపడి రైతు పశుగ్రాసానికి దాచిపెట్టిన గడ్డివామి దగ్ధమైన సంఘటన శనివారం అల్లూరుపేటలో చోటుచేసుకుంది. కాసల మధు అనే రైతు ప్రతి సంవత్సరం పశువుల కోసం గడ్డిని నిల్వ వుంచుతాడు. ఈ సంవత్సరం కూడా 15 ఎకరాల గడ్డిని పశువుల కోసం నిల్వ వుంచాడు.మధ్యాహ్నం గడ్డివామి దగ్ధమైంది. దీంతో రైతు ఆవేదన చెందాడు. స్థానికుల సమాచారంతో ఫైరింజన్ వచ్చి మంటలను అదుపు చేశారు. అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గడ్డివామి దగ్ధమైన కారణాలను స్థానికులు, రైతు నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ టిడిపి అనుచరులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత రైతును పరామర్శించారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని దగదర్తి, కందుకూరు, లింగసముద్రం మండలాలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
సెల్ నెం: 7675867756